# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్



**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209



వరంగల్ సంపుటి : 2 సంచిక : 146 గురువారం 27 - 06 - 2024 పేజీలు : 08 వెల : 5


## రీజనల్ రింగ్ రోడ్డుపై
## కేంద్ర మంత్రితో
# సీఎం, మంత్రుల చర్చ



ఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు : రీజనల్ రింగ్ రోడ్డుపై తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కారీ తో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఈరోజు (బుధవారం) సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన ప్రధాన సమస్యలపై చర్చించారు. ఈ భేటీకి సంబంధించిన అంశాలను మీడియాకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రానికి కావాల్సిన రోడ్ల నెట్‌వర్క్‌కు కావాల్సిన అంశాలపై ప్రెజెంటేషన్ ఇచ్చినట్లు తెలిపారు. తెలంగాణలో రోడ్డు నెట్‌వర్క్ విస్తరణ పైన సుదీర్ఘంగా నితిన్ గడ్కరీతో చర్చించామని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు పనులు త్వరితగతిన చేపట్టే అంశంపై చర్చించామన్నారు. విజయవాడ రోడ్డును ఆరు లైన్లుగా మారుస్తామని ప్రకటించారు. హైదరాబాద్ కల్వకుర్తి రోడ్డుపై చర్చించామన్నారు. వారం రోజుల్లో అన్ని శాఖలతో కలిపి మరో సమావేశం పెడతామని తెలిపారు. అన్ని శాఖల నుంచి ఒకేసారి క్లియరెన్స్ వచ్చేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రీజనల్ రింగ్ రోడ్డుపై లోతుగా చర్చించామని.. వారు దానికి అంగీకరించారని వివరించారు. విజయవాడ - హైదరాబాద్ రోడ్డుకు టెండర్లను పిలిచేందుకు అంగీకరించారని చెప్పారు. హైదరాబాద్ - కల్వకుర్తి రోడ్డు, ఇతర రోడ్లపై చర్చ జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కావాల్సిన అన్ని సహాయక సదుపాయాలు

2 లో

## లోక్‌సభ స్పీకర్‌గా
# ఓం బిర్లా ఎన్నిక



● మూజువాణి ఓటుతో రెండోసారి బాధ్యతలు
● అభినందించిన ప్రధాని మోడీ, విపక్షనేత రాహుల్

న్యూఢిల్లీ,జూన్ 26 :లోక్‌సభ స్పీకర్‌గా మరోసారి ఓంబిర్లా గెలుపొందారు. బుధవారం జరిగిన ఓటింగ్‌లో ఇండియా కూటమి అభ్యర్థి కె.సురేశ్‌పై ఓం బిర్లా గెలుపొందారు. మూజు వాణీ ఓటుతో ఓంబిర్లా విజయం సాధించినట్లు ప్రొటెం స్పీకర్ బర్తృహరి మహతాబ్ ప్రకటించారు. ఉదయం సభ ప్రారంభం కాగానే ఎన్డీయే కూటమి తరఫున లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా పేరును ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రతిపాదిస్తూ సభలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని రాజ్‌నాథ్ సింగ్ సహా మంత్రులు, ఎన్డీయే ఎంపీలు బలపరిచారు. మరోవైపు ఇండియా కూటమి తరఫున కె.సురేశ్ పేరును శివసేన (యుబిటి) ఎంపీ అరవింద్ సావంత్ తీర్మానం చేశారు. దీన్ని పలువురు విపక్ష ఎంపీలు బలపర్చారు. అనంతరం స్పీకర్ పదవికి ఎన్నిక చేపట్టారు. మూజువాణీ ఓటుతో చేపట్టిన ఈ ఎన్నిక ప్రక్రియలో ఓం బిర్లా

2 లో

# ఓవైసీ లాంటివారితో దేశానికి ప్రమాదం

▸▸ ఇలాంటి వారిని పార్లమెంట్‌కు పంపడం ముప్పు
▸▸ అసదుద్దీన్ పార్లమెంట్ వ్యాఖ్యలపై మండిపడ్డ మాధవీలత



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : పార్లమెంట్‌లో ఎంపీగా ప్రమాణ స్వీకారం సందర్భంగా హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేత కొంపెల్ల మాధవీలత తీవ్రంగా స్పందించారు. ఒవైసీ పార్లమెంట్‌లో అల్లాహుఅక్బర్ తో పాటు జై పాలస్తీన్ అనడంపై ఆమె తీవ్ర అభ్యంతరం తెలిపారు. అల్లా అన్న నోటితో జై పాలస్తీన్ అనడం ఏంటని.. అతని ఉద్దేశాలు ఏంటని ప్రశ్నించారు. ఇలాంటి వారి వల్ల దేశ భద్రతకు ముప్పు అని.. తక్షణం ఇతణ్ని విచారణ చేయాల్సి ఉందని ఓ వీడియోను విడుదల చేశారు. 'పార్లమెంటులో జై బోలో భారత్ మాతాకీ అనాల్సిన నోటి నుంచి జై పాలస్తీనా అనే మాట ఆయన నోటి నుంచి వచ్చిందంటే.. దేశానికే దౌర్భాగ్యం. ఇలాంటివారిని

2 లో

## నిమ్జ్ ఏర్పాటులో
# నిరుద్యోగులకు ఉపాధి

### మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడి



సంగారెడ్డి, జూన్ 26 : నిమ్జ్ అనేది ఒక అద్భుతమైన ఆలోచన అని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. నిమ్జ్ రావడంతో జహీరాబాద్ నియోజకవర్గ చుట్టుపక్కల కూడా అభివృద్ధి జరుగుతుందని అన్నారు. నిమ్జ్ వల్ల 3.లక్షల మంది యువతకు ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ సుమారు 50 వేల కోట్ల వరకు కాస్ట్ పెరుగుతుందని చెప్పారు.

2 లో

## ఆ కేసులు ఎత్తివేయాలని
# కేసీఆర్ కోరడం బాధ్యతారాహిత్యమే..



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : మాజీ సీఎం కేసీఆర్‌పై టీజేఎస్ అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం షాకింగ్ కామెంట్స్ చేశారు. తనపైన ఉన్న కేసులు ఎత్తివేయాలని కేసీఆర్ కోరడం బాధ్యతారాహిత్యమేనని అన్నారు. మేడిగడ్డ డిజైన్ ఒకటైతే.. నిర్మాణం మరొక రకంగా చేయడంతో కుంగిపోయిందని చెప్పారు. ప్రాజెక్టు నిర్మాణ మెటిరీయల్ సక్రమంగా లేదు, నిర్వహణ కూడా లేదని డ్యాం సేఫ్టీ అధికారులు చెప్పారని గుర్తుచేశారు. ఈరోజు(బుధవారం) తన కార్యాలయంలో కోదండరాం మీడియాతో మాట్లాడారు.

2 లో

## సీఎం రేవంత్ ఫిరాయింపులను
# ప్రోత్సహిస్తున్నారు

### జగదీష్ రెడ్డి షాకింగ్ కామెంట్స్



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : బీఆర్ఎస్ బీఫామ్‌పైన గెలిచిన పోచారం శ్రీనివాసరెడ్డి , డా. సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం చట్ట వ్యతిరేకమైన పని అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. గూడెం మహిపాల్ రెడ్డీ పార్టీ మార్పుపై స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డే ఇల్లు ఇల్లు తిరిగి కండువాలు కప్పుతున్నారని ఎద్దేవా చేశారు.తమ ఎమ్మెల్యేలను ఢిల్లీలో కలవడని గ్యారెంటీ ఏముందని ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపుల చట్టం ప్రకారం ఆ ఎమ్మెల్యేల సభ్యతం రద్దు కావల్సి ఉన్నదన్నారు. నిన్నటి నుంచి స్పీకర్ అపాయింట్మెంట్ కోసం ఎదురుచూస్తున్నామని తెలిపారు. తమకు అపాయింట్మెంట్

2 లో




## బోనాలకు
# సమన్వయంతో పనిచేయాలి

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : బోనాలు, బల్కంపేట ఎల్లమ్మ కల్యాణం విజయవంతం అయ్యేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. జూలై 9న ఎల్లమ్మ కల్యాణం జరగనుంది. ఈ నేపథ్యంలో వివిధ శాఖల అధికారులు,

2 లో

## దీపాదాస్ మున్షీతో ముగిసిన
# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి భేటీ



ఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ భవన్ శబరి బ్లాక్‌లో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీతో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి భేటీ ముగిసింది. సమావేశ అనంతరం బయటకు వచ్చిన దీపదాస్ మున్షీని మీడియా ప్రశ్నించగా.. పార్టీలో ఎవరు అసంతృప్తిగా లేరని, ఊహాజనిత ప్రశ్నలకు తాను సమాధానాలు చెప్పనంటూ బదులిచ్చారు. మీడియాతో మాట్లాడేందుకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సైతం నిరాకరించారు. తర్వాత మాట్లాడతా అంటూ వెళ్లిపోయారు. భేటీలో ఏం మాట్లాడారనే దానిపై స్పష్టత లేదు.జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కాంగ్రెస్‌లో చేర్చుకోవడంపై జీవన్ రెడ్డి మనస్తాపానికి గురయ్యారు. దీంతో రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వంపై అసంతృప్తిగా ఉన్నారు. తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా

2 లో

## చిన్నారిపై దుర్మార్గుడి
# అత్యాచారయత్నం

హైదరాబాద్,జూన్26 :హైదరాబాద్ ఎల్బీనగర్ లో దారు ణం జరిగింది. అభం శుభం తెలియని నాలుగేళ్ల చిన్నారిపై శ్రీకాంత్ అనే కామాంధుడు అరాచకానికి పాల్పడ్డాడు. చిన్నారిని బాత్‌రూంలోకి తీసుకెళ్ళి అత్యాచార యత్నం చేశాడు. చిన్నారి అరుపులుతో తల్లి బాత్ రూం వద్దకు వెళ్లి చూసింది. లోపల నుంచి అరుపు లు

2 లో

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

గురువారం 27 -06- 2024



# సంపాదకీయం

## స్పీకర్‌పై సమవర్తిలా ప్రవర్తించాలి !

లోక్‌సభ అంటే దేశ ప్రజలందరిని ప్రతిబించే సభ. ఇది ఏ ఒక్కరిదో కాదు. అధికార పక్షమైనా, విపక్షమైనా అంతా ప్రజల ప్రతినిధులుగా ఎన్నుకోబడి వచ్చినవారే. విపక్షంలో ఉన్న వారైనా తమ నియోజకవర్గ ప్రజలకు ప్రాతినిధ్యం వహించేవారుగా గుర్తించాలి. విపక్షం అంటే గంజిలో ఈగలాగా తీసేసే సంస్కృతి పోవాలి. విపక్షానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి, వారు లేవనెత్తే సమస్యలపై చర్చ చేయాలి. ఇలా ఏ ఒక్క సభ్యుడినైనా తిరస్కారానికి గురి చేయకుండా గౌరవించడం ద్వారా పార్లమెంట్ ఔన్నత్యాన్ని పెంపొందిం చాలి. పార్లమెంట్ అంటే ప్రజల సమస్యలపై చర్చకు వేదిక కావాలి. పరిష్కారానికి దారి చూపాలి. సత్వర నిర్ణయాలు తీసుకోవాలి. తద్వారా ప్రజలకు బాసటగా నిలవాలి. అప్పుడే పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై ప్రజలకు నమ్మిక కుదురుతుంది. ఈ క్రమంలో స్పీకర్ పదవి అన్నది చాల ఉదాత్తమైన పాత్ర పోషించేది. దేశప్రజల సమస్యలను ప్రస్తావించేలా, దానిపై సమగ్రంగా చర్చ జరిగేలా, అలాగే సంప్రదాయాలను పాటించేలా చూడాలి. ఇప్పుడు విపక్ష సభ్యుల సంఖ్య పెరిగినందున గతంలో లాగా బుల్‌డోజ్ వ్యవహారం కుదరదు. అధికార పక్షానికి కొంత తక్కువగా వారికి చేరువలోనే విపక్షం కూడా బలంగానే ఉంది. అందువల్ల సమస్యలను లేవనెత్తినప్పుడు, వాటిపై చర్చ జరిగేలా చూసి, ప్రభుత్వం సంతృప్తికర సమాధానం ఇచ్చేలా చేయడంలో స్పీకర్ కీలక భూమిక పోషించాల్సి ఉంటుంది. ఇది ఇరుపార్టీల మధ్య పోటీ కాదు కనుక చర్చలు చేయడంలో స్పీకర్ ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలి. దేశ ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు విపక్షం ఎప్పుడు సిద్ధంగా ఉంటుంది. అవసరమైతే నిలదీస్తుంది. ఈ క్రమంలో స్పీకర్ ధర్మపక్షపాతిగా నిలవాలి. గురుతర బాధ్యతను నిర్వర్తించాలి. దేశంలో లోక్‌సభ స్పీకర్ అనేది ఒక కీలక పదవి. దీని కోసం ప్రతి ఐదేళ్లకోసారి అధికారం, ప్రతిపక్ష నేతల మధ్య పోటీ జరుగుతూనే ఉంటుంది. ఈ క్రమంలోనే స్పీకర్ పదవి కోసం జరిగిన ఎన్నికలో తిరిగి ఓం బిర్లా ఎన్నికయ్యారు. అధికార పక్షానికి చెందిన ఓం బిర్లా కోట నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ప్రతిసారీ ఏకగ్రీవంగా ఎంపిక చేయాలనే లక్ష్యంతో సాగిన పార్లమెంట్ ఇప్పుడు మాత్రం పోటీ ద్వారా స్పీకర్‌ను ఎన్నుకుంది. డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వాలని కాంగ్రెస్ డిమాండ్ చేయగా, బీజేపీ స్పందించలేదు. దీంతో ఆగ్రహించిన ప్రతిపక్షాలు స్పీకర్ పదవి కోసం తమ అభ్యర్థిని నిలబెడుతున్నట్లు ప్రకటించాయి. ఈ క్రమంలో ప్రొటెం స్పీకర్ సభలో ఓటింగ్ నిర్వహించారు. ఎన్డీయేమరోసారి ఓం బిర్లాను అభ్యర్థిగా నిలబెట్టగా, విపక్షాలు కే సురేష్‌ను బరిలోకి దింపాయి. దేశచరిత్రలో స్పీకర్ ఎన్నిక జరగడం ఇది మూడోసారి. లోక్‌సభలోని 542 సీట్లలో, ఎన్‌డిఎకు 293 సీట్లు ఉన్నాయి. విపక్షాలకు సంఖ్యా బలం లేదు. కాబట్టి డిప్యూటీ స్పీకర్ పదవి కూడా ఎన్డీయేకే దక్కే ఛాన్స్ ఉంది. ఈ క్రమంలో ఓం బిర్లా స్పీకర్‌గా మూజువాణి ఓటుతో నెగ్గారు. బిర్లా రెండోసారి స్పీకర్‌గా ఎన్నికైన తొలి బీజేపీ నేతగా చరిత్రకెక్కారు. ఇంతకు ముందు కాంగ్రెస్‌కు చెందిన బలరాం జాఖర్ రెండుసార్లు స్పీకర్‌గా ఉన్నారు. లోక్‌సభలో మొత్తం ఎంపీల సంఖ్య 543. బీజేపీకి 240 మంది ఎంపీలు ఉన్నారు. కాగా ఎన్డీయేకు మొత్తం 293 మంది ఎంపీలు కలరు. టీడీపీ నుంచి 16 మంది, జేడీయూ నుంచి 12 మంది ఎంపీలు ఉన్నారు. ఇండియా కూటమికి 235 మంది ఎంపీలు ఉండగా, వారిలో కాంగ్రెస్‌కు 98 మంది, ఇతరులకు 14 మంది ఉన్నారు. లోక్‌సభలో టీఎంసీకి 29 మంది ఎంపీలు ఉన్నారు. వీరంతా ఆయా ప్రాంతాల ప్రజలకు ప్రతినిధులుగా లోక్‌సభలో అడుగు పెట్టారు. ఈ క్రమంలో అనేక సమస్యలు ఇప్పుడు దేశం ముందున్నాయి. సాధారణంగా విపక్షమే ఈ సమస్యలను ప్రస్తావిస్తుంది. దేశం స్వాతంత్ర్యం సాధించుకుని గర్వంగా 75 ఏళ్లు పూర్తి చేసుకున్న తరుణంలో, కష్టాలు,నష్టాలు భరించి, ఆకలి బాధలను మరచి ప్రజలు దేశం పట్ల తమకున్న భక్తిని చాటుతున్నారు. ఇదే సమయంలో పాలకులు తమ విధానాల్లో, ఆలోచనల్లో మార్పులతో ముందుకు సాగాలి. పటిష్ట భారత నిర్మాణానికి కంకణబద్ధులు కావాలి. రాజకీయాలను పక్కన పెట్టి సానుకూలంగా ఆలోచన చేసి ముందుకు సాగాల్సిన సమయమిది. అన్నిరంగాల్లో మనం ముందంజ వేయాల్సిన దశలో ఇంకా దిగుబడులపై ఆధారపడుతూ ఎగుమతుల విషయంలో లక్ష్యం లేకుండా సాగుతున్నాం. రాజకీయ దృక్కోణంలో కాకుండా అభివృద్ధి కోణంలో పాలన చేయాల్సిన విషయాన్ని పాలకులు వంటబట్టించు కోవాల్సి ఉంది. ఐదేళ్లు అధికారంలోకి రాగానే మరో ఐదేళ్లు గద్దెపై ఉండడ మెలా అన్న ఆలోచన చేయడం వల్లనే భారత్ 75 ఏళ్ల తరవాత కూడా ఇంకా దారిద్య్రం, నిరక్షరాస్యత, వసతుల కొరత, ఆహారధాన్యాల కొరతతో అలమటిస్తోంది. ఇదంతా పాలకుల దృష్టి లోపంగా చూడాలి. విద్యా,వైద్యరంగం ఎందుకు వెనకబడి ఉందో తెలుసుకోవాలి. పేపర్ లీకేజీల్లాంటివి జరగడం విద్యార్థుల ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీస్తున్నాయి. ఇలాంటి వాటిపై చర్చించి, అక్రమాలను అరికట్టేందుకు పూనుకోవాలి. ఆహార ధాన్యాలను ఇంకా ఎందుకు దిగుమతి చేసుకుంటు న్నామో ఆలోచన చేయాలి.

## అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో డ్రగ్స్ నియంత్రణ ర్యాలీ



గుడివాడ, తెలంగాణ ముచ్చట్లు : డ్రగ్స్ వద్దు భవిష్యత్తు ఆరోగ్యం ముద్దు అంటూ ర్యాలీ గా వెళ్తూ ప్రజలకు, వాహక దారులకు చైతన్యవంతులను చేస్తూ విద్యార్థులు నినాదాలు చేసారు. గంజాయ్, హాసిష్,కొకైన్, హెరైన్,సీట్ల కవర్ అతికించు సొల్యూ షవ్ంగమ్,మందు బిల్లలు వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, విద్యార్థులతో గుడివాడ ప్రధాన కూడాలి నెహ్రు చౌక్ లో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఎస్పై కరుణ ప్రియ ప్రతిజ్ఞ చేయించారు. బుధవారం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో మరియు గుడివాడ వన్ టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో కృష్ణజిల్లా ఉన్నతాధికారులు ఉత్తర్వులు ప్రకారం జూన్ 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిఐ రామ్మోహన్ రావు మాట్లాడుతూ మత్తు మాదకద్రవ్యాలకు విద్యార్థులు చాలా దూరంగా ఉండాలి.

## చిన్నారిపై దుర్మార్గుడి అత్యాచారయత్నం

వస్తుండటంతో గట్టిగా బాత్ రూం డోర్ ను తన్నింది. దీంతో అలర్ట్ అయిన శ్రీకాంత్ తల్లిని తోసేస్తూ బాత్ రూంలోంచి బయటకు పరుగు తీశాడు. ఆదివారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎక్కడ ఫిర్యాదు చేయాలో తెలియని తల్లిదండ్రులు దిక్కు తోచని స్థితిలో గడిపారు. 10రోజుల క్రితమే వారు ఏపీ నుండి హైదరాబాద్‌కు బతుకుదెరువు కోసం వచ్చినట్టు తెలుస్తుంది. నిందితుడు జిహెచ్ఎంసి లో వర్కర్ గా పనిచేరుస్తున్నట్లు సమాచారం.

## లోక్ సభ స్పీకర్‌గా ఓం బిర్లా ఎన్నిక

విజేతగా నిలిచారు. స్పీకర్‌గా ఎన్నికైన ఓంబిర్లాకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అభినందనలు తెలిపారు. అనంతరం ఓంబిర్లాను మోదీ, రాహుల్, కిరణ్ రిజుజు సాదరంగా సభాపతి స్థానం వద్దకు తీసుకెళ్లి స్పీకర్ కుర్చీలో కూర్చోబెట్టారు. స్పీకర్ పదవికి ఈ సారి ఎన్నిక అనివార్యమైన విషయం తెలిసిందే. స్పీకర్ ఎన్నికను ఏకగ్రీవం చేసేందుకు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే సర్కారు ప్రతిపక్షాలతో జరిపిన చర్చలు ఫలించలేదు. డిప్యూటీ స్పీకర్ పదవిని ఇవ్వాలన్న షరతుకు ప్రభుత్వం అంగీకరించకపోవడంతో స్పీకర్ స్థానానికి విపక్ష ఇండియా కూటమి అభ్యర్థిని నిలిపింది. ఇండియా కూటమి తరఫున సీనియర్ ఎంపీ కొడికున్నిల్ సురేశ్ బరిలో నిలిచారు. దీంతో గత 50 ఏండ్లలో తొలిసారిగా, స్వతంత్ర భారత చరిత్రలో మూడోసారి లోక్‌సభ స్పీకర్ పదవికి ఎన్నిక జరిగింది. ఈ క్రమంలో 18వ లోక్‌సభ స్పీకర్‌గా మరోసారి బీజేపీ ఎంపీ ఓం బిర్లా ఎన్నికయ్యారు. వరుసగా రెండోసారి లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికై చరిత్ర సృష్టించారు. బుధవారం లోక్‌సభలో జరిగిన ఎన్నిక పక్రియలో ఇండియా కూటమి అభ్యర్థిపై మూజువాణి ఓటుతో విజయం సాధించారు. ఓం బిర్లా కోటా-బుండి లోక్‌సభ స్థానం నుంచి మూడోసారి ఎంపీగా ఎన్నికయ్యారు. 2019లో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని మోదీ 2.0 ప్రభుత్వంలో లోక్‌సభ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈసారి కూడా ఉన్‌డిఎ ఆయనను లోక్‌సభ స్పీకర్ అభ్యర్థిగా ప్రకటించింది. ఇతర పార్టీలు కూడా బయటి నుండి ఓం బిర్లాకు మద్దతు పలికారు. దీంతో ఓం బిర్లా రెండవసారి లోక్‌సభ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఓం బిర్లా వరుసగా రెండు పర్యాయాలు లోక్‌సభ స్పీకర్‌గా పనిచేసిన రాజస్థాన్‌కు చెందిన బలరాం జాఖర్‌తో సమానంగా నిలిచి చరిత్ర సృష్టించారు. ఇప్పటి వరకు లోక్‌సభ స్పీకర్‌గా వరుసగా రెండుసార్లు ఎన్నికై తన పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న ఏకైక లోక్‌సభ స్పీకర్‌గా బలరాం జాఖర్ నిలిచారు. తెలుగు వారైన నీలం సంజీవరెడ్డి, జిఎంసి బాలయోగి వంటి అనుభవజ్ఞులైన నాయకులు, సంగ్మా కూడా రెండుసార్లు లోక్‌సభ స్పీకర్ అయినప్పటికీ 5 సంవత్సరాల పదవీకాలాన్ని పూర్తి చేయలేకపోయారు. బలరామ్ జాఖర్ 1980 నుండి 1985 వరకు తిరిగి 1985 నుండి 1989 వరకు తన రెండు పర్యాయల పదవీకాలాన్ని పూర్తి చేశారు. ఇక రెండు పర్యాయాలు లోక్‌సభ చేసిన వారిలో ఎం.ఏ. అయ్యంగార్ ప్రథముడు. స్వాతంత్ర భారత దేశంలో మొట్ట మొదటి లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ అయిన అయ్యంగార్, మార్చి 8, 1956 నుండి మే 10, 1957 వరకు స్పీకర్‌గా పనిచేశారు. ఆపై మళ్లీ మే 11, 1957 నుండి ఏప్రిల్ 16, 1962 వరకు ఎన్నికయ్యారు. లోక్‌సభ తొలి స్పీకర్ గణెళిష్ వాసుదేవ్ మావలంకర్ మరణం తర్వాత అయ్యంగార్ తొలిసారి స్పీకర్ అయ్యారు. అయ్యంగార్ సభాపతిగా ఆమోదించిన మైలురాయి చట్టాలలో వరకట్న నిషేధ చట్టం ఒకటి. ఇక తర్వాత డాక్టర్ గుర్దియాల్ సింగ్ ధిల్లాన్ ఆగస్టు 8, 1969న మొదటిసారిగా లోక్‌సభ స్పీకర్ అయ్యారు. మార్చి 17, 1971 వరకు ఆ స్థానంలో కొనసాగారు. స్పీకర్‌గా అతని రెండవ పదవీకాలం మార్చి 22, 1971న ప్రారంభమై డిసెంబర్ 1, 1975 వరకు కొనసాగింది. ఓం బిర్లా విషయానికి వస్తే, ఇప్పటివరకు పోటీ చేసిన ఆరు ప్రధాన ఎన్నికల్లో అజేయంగా నిలిచారు. 2019లో బీజేపీ ఆయనను లోక్‌సభ స్పీకర్‌గా చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. రెండోసారి ఎంపీ అయిన బిర్లా లోక్‌సభ స్పీకర్ కావడం అప్పట్లో సంచలనం సృష్టించింది. ఇక మరోసారి ఓం బిర్లాను ఎన్డీయే అభ్యర్థిని చేసింది.

## రీజనల్ రింగ్ రోడ్డుపై కేంద్రమంత్రితో సీఎం, మంత్రుల చర్చ

కలిపిస్తామని నితిన్ గడ్కారీకి చెప్పామని అన్నారు. వారం రోజుల్లో హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో అన్నిశాఖల అధికారులతో సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. తెలంగాణ అభివృద్ధికి సహకరిస్తున్న నితిన్ గడ్కారీకిఈసందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ధన్యవాదాలు తెలిపారు.

**రాజధానుల మధ్య ఆరు లైన్ల రోడ్డు: మంత్రి కోమటిరెడ్డి**

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో పలు విషయాలపై చర్చించామని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. రోడ్లు, భూ సమస్యలను బీఆర్ఎస్ ప్రభుత్వం పరిష్కరించలేదని మండిపడ్డారు. హైదరాబాద్, అమరావతి రెండు రాజధానుల మధ్య ఆరు లైన్ల రోడ్డు నిర్మిస్తున్నామని ... రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తామని ప్రకటించారు. అలాగే ఎక్స్‌ప్రెస్‌వే కూడా నిర్మిస్తామని చెప్పారు. శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తామన్నారు. ఎన్నికలు అయిపోయాయి, రాజకీయాలు పక్కనపెట్టి అభివృద్ధి కోసం పని చేస్తామని స్పష్టం చేశారు. చాలా రోడ్ల సమస్యలపైన ఈరోజు క్లారిటీ వచ్చిందన్నారు. ఉప్పల్ ఘట్‌కేసర్ ఫ్లై ఓవర్‌ను ఏడాదిన్నరలో పూర్తి చేస్తామని వివరించారు. తెలంగాణ అభివృద్ధి మాత్రమే ముఖ్యమని.. తమ మధ్య ఎలాంటి రాజకీయాలు లేవని, అందరం బాగానే ఉన్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

## దీపాదాస్ మున్షీతో ముగిసిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి భేటీ

చేయాలని నిర్ణయించుకున్నారు. మంత్రి శ్రీధర్ బాబు, విప్‌లు ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్ కలిసి బుజ్జగించినా ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో అధిష్ఠానం పిలుపు మేరకు ఢిల్లీలో దీపాదాస్ మున్షీతో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు.

## బోనాలకు సమన్వయంతో పనిచేయాలి

స్థానికులతో హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎల్లమ్మ కల్యాణ ఉత్సవాల్లో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత సంవత్సరం బోనాలకు రూ.15 కోట్లు ఇస్తే, ఈ సంవత్సరం దేవాదాయ శాఖ మంత్రి చొరవతో 20 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు.

## ఓవైసీ లాంటివారితో దేశానికి ప్రమాదం

ప్రోత్సహిస్తున్నందుకు 130 కోట్ల మంది భారతీయులు మనల్ని మనమే ప్రశ్నించుకోవాలి. రజాకార్ల నుంచి వచ్చి.. వారిని చంపి వారి ఎంఐఎం పార్టీని కైవసం చేసుకొని గత 40 నుంచి 50 ఏళ్ల నుంచి తెలంగాణలో పాలన చేస్తున్నారు. ఇక్కడ ఏ పార్టీ అధికారంలోకి వస్తుందో.. వీరికి మద్దతివ్వడం ఆనవాయితీగా వస్తోందని మండిపడ్డారు. తమ్ముడు చిటికె వేస్తాడు.. 15 నిమిషాల్లో ఖబడ్దార్ ఈ దేశాన్ని శ్మశానం చేస్తా అంటాడు. నేను ఆపాను కాబట్టే అతను ఆగుతున్నాడు.. లేదంటే ఏం చేస్తాడో చూస్కోండి అని అన్న అంటాడు. వీరు ఏం చేస్తారు? జై పాలస్తీన్ అని పార్లమెంట్‌లో అన్నప్పుడు వీరి మనస్తత్వం ఏంటి? ఇలాంటి వారిని మనం పార్లమెంట్‌లోకి తీసుకొచ్చి కూర్చోబెడుతున్నాం. ప్రశ్నించేవారు లేరా? ఈ దేశ సంరక్షణ ఏ దిశగా వెళ్తోంది. 130 కోట్ల జనాభా మధ్యలో ఇలాంటి వారు మనతో ఉండడమే కాకుండా.. అక్రమ మార్గంలో ప్రజాప్రతినిధులై పార్లమెంటులో కూర్చొంటే దానికి రక్షణ ఎక్కడుంది? వీరు హమాస్ వాళ్లా? వారి కోసం పని చేస్తారా? హమాస్ ఆశయాలను భారత దేశంలో అమలు చేయడానికో.. లేదా వారిని సంతృప్తి పర్చడం కోసం ఇక్కడ పని చేస్తున్నారా? ఏ దేశంలో అయినా పుట్టిన వారు అదే తన మాతృభాష, మాతృభూమిని పాటించి, అదే తన జీవిత లక్ష్యం అని అనుకుంటారు. వీరి ఉద్దేశం అలా లేదు. వీరెప్పుడూ పేరు, ప్రఖ్యాతి, డబ్బు కోసం పరితపించే వికృతమైన వ్యక్తులు వీరు. భగవత్ నామం అల్లా అని పేరు చెప్పి.. జై పాలస్తీన్ అన్నాడంటే.. అతని మనస్సులోంచి వచ్చిన మాటలివి. అతను ఎందుకు ఈ మాటలు అన్నాడు. కచ్చితంగా జాతీయ భద్రతా మండలి వారు ఒవైసీని కూర్చోబెట్టి ప్రశ్నించాలి. అతని మదిలో ఏ ఆలోచనలు ఉన్నాయెూ తేల్చాలి. ఇప్పుడు కనుక మనం మేల్కోకపోతే, పరిష్కరించుకోకపోతే.. ఈ భారత్ శత్రువులకు పాలు పోసి పెంచినట్లు అవుతుంది‘ అని మాధవీ లత అన్నారు.

## ఆ కేసులు ఎత్తివేయాలని కేసీఆర్ కోరడం బాధ్యతారాహిత్యమే..

తుమ్మిడిహట్టిని పరిశీలించాలని ప్రభుత్వం, కమిషన్‌ను కోరామన్నారు.ఇంజనీర్ సూచనలను గత ప్రభుత్వం బేఖాతరు చేసిందని మండిపడ్డారు. మేడిగడ్డ ప్రాజెక్టు అవినీతి చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని హెచ్చరించారు. కమిషన్ వేస్తే వాస్తవాలు బయటకు వస్తాయని అసెంబ్లీలో బీఆర్ఎస్ కోరిందని చెప్పారు. విచారణ కమిటీని రద్దు చేయించి.. వాస్తవాలు బయటకు రాకుండా ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. బొగ్గు గనులను వేలం వేయడమంటే ప్రైవేటీకరణకు దారి తీయడమేనని చెప్పారు. బొగ్గు గనులను సింగరేణికే అప్పగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని కోదండరాం పేర్కొన్నారు.

## నిమ్జ్ ఏర్పాటులో నిరుద్యోగులకు ఉపాధి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చబోతున్నామని చెప్పారు. రూ. 31 వేల కోట్ల రూపాయల రైతు రుణ మాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేయబోతున్నామని తెలిపారు. మల్లన్నసగర్ భునిర్వసుతుల కోసం. 123.ఉనీ. రద్దు చేయాలని ఆ సైన్డ్ భూములు పట్టా భూములకు సమానంగా నష్టపరిహారం చెల్లించాలని పోరాటం చేశామని ఈ మేరకు తగిన న్యాయం చేస్తామని చెప్పారు. సీఎం యువకుల కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లు తీసుకొస్తున్నారని వాటి వల్ల యువతలో ఎంతో నైపుణ్యత పెరుగుతుందని చెప్పారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU TELTEL12273 తెలుగు దిన పత్రిక

# చంద్రయ్య మృతికి నామ సంతాపం - నివాళి

## ఫోన్ లో ఏదునూరి కుటుంబ సభ్యులకు నామ పరామర్శ





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : బీఆర్ఎస్ పార్టీ వైరా మండల నాయకులు ఏదునూరి శ్రీనివాసరావు తండ్రి ఏదునూరి చంద్రయ్య ఇటీవల మృతి చెందగా, బుధవారం వైరాలో దశ దిన కర్మ కార్యక్రమం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఏదునూరి శ్రీనివాసరావు కు ఫోన్ చేసి, పరామర్శించి, వారి తండ్రి మృతికి సంతాపం తెలిపి, నివాలర్పించారు. ఆయన పవిత్రాత్మకు శాంతి కలగాలని దైవాన్ని కోరుకున్నారు. దైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు మానసిక భరోసా కల్పించారు.

**కనకమేడల సంతాపం**

కాగా నామ నాగేశ్వరరావు ఆదేశాలతో ఖమ్మంలోని నామ క్యాంప్ కార్యాలయం ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ నేతృత్వంలో కూడా పార్టీ నాయకులు వైరా వెళ్లి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని, చంద్రయ్య చిత్ర పటానికి పూల మాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపి, నివాలర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను కలిసి, పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, నాయకులు చిత్తారు సింహాద్రి యాదవ్, షేక్ సైదా, వీసం శ్రీనివాసరావు, గుగ్గిళ్ల రాధాకృష్ణ, వాకదాని కోటేశ్వరరావు, శింగారపు నరేష్, తదితరులు పాల్గొన్నారు.






# మాదక ద్రవ్యాల బారిన పడి యువత జీవితాలు నాశనం చేసుకోవద్దు

## - వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: మాదక ద్రవ్యాల బారిన పడి యువత జీవితాలు నాశనం చేసుకోవద్దని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.ప్రపంచ మాదకద్రవ్యాలు అక్రమ రవాణా దినోత్సవాన్ని పోలీస్ జిల్లా సంక్షేమ దాఖలు సంయుక్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించి, భారీ ర్యాలీ చేపట్టారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రసంగిస్తూ యువత మారక ద్రవ్యాల ను ఒకసారి వాడి చూద్దామని ఒక్కసారి వాడటం వలన బానిస అయిపోయినా నని అనుకొని మొదటిసారి వాడుతున్నారు ఆ ఒక్క సారీ చేసిన మొదటి తప్పు కే యువత కాల క్రమేణ బానిసలై తన జీవితంతో పాటు తనపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యుల జీవితాలు చిద్రం అయిపోతాయని పేర్కొన్నారు. అందుకే యువత ఒక్క సారి కూడా సిగరెట్. గుట్కా. పాన్ మసాలా. గంజాయి వంటి వంటి వాటికి జోలికి పోవద్దని పిలుపునిచ్చారు యువత గొప్ప కళలు కానీ వాటి సహకారాన్ని పాటు పడాలని కోరారు. జిల్లా ఎస్పీ రక్షిత మూర్తి, అదనపు కలెక్టర్ సంచిత్ సంగ్వార్, జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మన దేశం కోసమే మన దేహం వుంది

## -జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్








ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి రైల్వే స్టేషన్ వరకు. ర్యాలీ నిర్వహణ చెపట్టారు. వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, బాల బాలికలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, దివ్యాంగులు తోచేపట్టిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ పాల్గొన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా పోస్ట్ ఆఫీస్ సెంటర్లో డ్రగ్ దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పోరాడతామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కొత్తగూడెం రైల్వే స్టేషన్ నందు ఏర్పాటుచేసిన సభలో కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ కొత్తగూడెం జిల్లా అతిపెద్ద జిల్లా అని, ఇంత పెద్ద సంఖ్యలో దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు యువత ఇంత ఎండలో ర్యాలీలో పాల్గొనడం స్ఫూర్తి కలిగించిందని తెలిపారు. యువత దివ్యాంగులను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంకల్పంతో డ్రగ్ రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న తరుణంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత, విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలో సభ్యులుగా చేరి, డ్రగ్స్ సోల్జర్స్ గా మారాలని విజ్ఞప్తి చేశారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పట్టణాలు, మండలాల్లోని పాఠశాలలు, కళాశాల విద్యార్థులకు వారం రోజుల పాటు విస్తృత స్థాయి లో అవగాహన కార్యక్రమాలు, ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మన దేహం ఉన్నది మన దేశం కోసమని మాదకద్రవ్యాలు సేవించి దేహాన్ని పాడు చేసుకోవద్దని కోరారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదక ద్రవ్యాలు రవాణా అరికట్టడంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అగ్రస్థానంలో ఉందని తెలిపారు.ఎవరైనా మాదకద్రవ్యాలు అక్రమ రవాణా లేదా సేవించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ర్యాలీని విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రెహమాన్, ఎక్సైజ్ సూపరిండెంట్ జానయ్య,జిల్లా సంక్షేమ అధికారి విజేత, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ స్వామి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచన రాణి, జిల్లా అధికారులు,పోలీస్ సిబ్బంది, దివ్యాంగులు, వయోవృతులు, ట్రాన్స్ జెండర్స్, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు మరియు విద్యార్థులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు





# సంక్షేమ హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : బుధవారం అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ స్థానిక ముస్తఫానగర్ లోని బిసి వెల్ఫేర్ బాలుర సంక్షేమ హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సంక్షేమ హాస్టల్స్ ను ఆసాంతం పరిశీలించిన అదనపు కలెక్టర్ హాస్టల్ లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ హాస్టల్ లో చదువుతున్న విద్యార్థులు ఏ తరగతి చదువుతున్నారు, పాఠశాలలో తరగతులు ప్రారంభమయ్యాయా, పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ అందించారా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, భోజన వివరాలను విద్యార్ధుల నుంచి తెలుసుకున్నారు. హాస్టల్ లో అందిస్తున్న ఆహారం రుచిగా, శుభ్రంగా ఉంటుందా, కోడి గుడ్డు, పండ్లు వంటి పౌష్టికాహారం అందిస్తున్నారా వివరాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. అనంతరం హాస్టల్స్ లో స్టాఫ్ టైం టేబుల్ వివరాలను, బాయ్స్ హాస్టల్ లోని టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగణం, వంట చేసే ప్రాంతాలను పరిశీలించారు. స్టోర్స్ లోని సరుకులను పరిశీలించారు. తాజా సరుకులను అందించాలని, హాస్టల్ లోపల, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అదనపు కలెక్టర్ అన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్



తెలంగాణ ముచ్చట్లు దేవరుప్పుల : దేవరుప్పుల మండలం ధర్మగడ్డ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మూఢ శంకర్ ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ బుధవారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి,ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.వారి వెంట మండల యూత్ అధ్యక్షుడు అనిల్ కుమార్,కామారెడ్డి గూడెం ఎంపీటీసీ మహ్మద్ జాకీర్,మండల నాయకులు రెడ్డిరాజుల రమేష్,తోటకూరి రమేష్,మాసంపల్లి మహేందర్,బట్ట యాదగిరి,శ్రీను,అంజయ్య,గ్రామ పార్టీ అధ్యక్షుడు భూక్యా యాదన్న,గూగులోతు ఆంజనేయులు,నల్ల యాదగిరి,భానోత్ జగ్రాం,నల్ల వెంకటేశ్వర్లు,మూడ బీక్కు,ధరావత్ నీమ,భూక్యా సోమ్లా,ధరావత్ తండ అధ్యక్షుడు ధరావత్ రవీందర్,కునుసోత్ లక్ష్మణ్,యూత్ అధ్యక్షుడు మూఢ సోమన్న,భానోత్ లోకేష్,బానోత్ కిరణ్,సోషల్ మీడియా భూక్య రాజు,ఉప్పుల ప్రకాష్,చింత శ్రీకాంత్,ఆకుల సంతోష్,చింత ఉపేందర్ తదితరులు ఉన్నారు.



# సిద్దిపేట జిల్లా లో యధేచ్చగా ఇసుక అక్రమ రవాణా

### -: నంగునూర్ మండలం నుంచి నిర్భయంగా తరలింపు
### -: పట్టించుకోని నంగునూరు ఎమ్మార్వో
### -: ఇసుక అక్రమ రవాణాతో అడుగంటుతున్న భూగర్భ జలాలు

నంగునూర్ మండలంలో నుండి ఇసుక అక్రమ రవాణా యథేచ్చగా సాగుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని మండల అధికారుల దృష్టికి తెచ్చినా, ఎలాంటి ఫలితం లేకపోవడంతో రైతులు, గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారని మండలంలో విమర్శలు వినిపిస్తున్నాయి. కొందరు అధికారుల అండదండలతోనే ఇసుక అక్రమ రవాణా, కృత్రిమ ఇసుక తయారీ దందా జోరుగా సాగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణా మూలంగా భూగర్భ జలాలు అడుగంటి బోర్లలో నీటిమట్టం పడిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని గ్రామాల నుంచి నిత్యం పగలు, రాత్రి తేడా లేకుండా ఇసుక అక్రమ రవాణా సాగుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. నిత్యం ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా పెద్ద ఎత్తున ఇసుకను అక్రమంగా రవాణా చేస్తూ ఇసుక మాఫియా రూ.లక్షలు సంపాదిస్తున్నారు. అదేవిధంగా వాగులు, పంట పొలాల నుంచి మట్టిని తవ్వి ఫిల్టర్ల ద్వారా ఇసుక తయారు చేసి విక్రయిస్తున్నారు. అక్రమ తవ్వకాల వల్ల కాల్వలు, వాగులు వ్యవసాయ పొలాలు దెబ్బతింటున్నాయని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలని పలువురు రైతులు, మండల ప్రజలు కోరుతున్నారు.

# నేడు కొత్తగూడెంలో భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి, పొంగులేటి, తుమ్మల పర్యటన

-మంత్రులతో కలిసి అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన

-గోదావరి వరదలపై కలెక్టరేట్లో అధికారులతో సమీక్ష







ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గురువారం కొత్తగూడెంలో పర్యటిస్తున్నారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావులతో కలిసి కొత్త గూడెంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేస్తారు. వర్ష కాలం నేపత్యంలో గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా గోదావరి వరదలపై కలెక్టరేట్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షిస్తారు. ఆతరువాత సహచర మంత్రులతో కలిసి మనుగూరు బయలుదేరి వెళ్లి మాతృవియోగం పొందిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లను పరమార్శిస్తారు. అదే విధంగా ఇటీవల స్వర్గస్థులైన పద్మశ్రీ ఆవార్డు గ్రహిత సకిన రాంచంద్రయ్య కుటుంబ సభ్యులను పరమార్శించి ప్రగాడ సంతాపం సానుభూతి తెలియజేస్తారు.

**డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క పర్యటన వివరాలు ఇలా**

డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క సహచర మంత్రులతో కలిసి గురువారం ఉదయం హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం నుంచి కొత్తగూడెంకు ఉదయం 9.30గంటలకు హెలిక్యాప్టర్లో బయలుదేరుతారు. ఉదయం 10.40 గంటలకు కొత్తగూడెంలోని ప్రగతిమైదాన్ ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులకు కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్ ఐటీడీఏ పి.ఒ, జిల్లా ప్రజాప్రతినిధులు ఇతర అధికారులు స్వాగతం పలుకుతారు. విద్యానగర్ డిస్టిక్ మినరల్ ఫండ్స్ రూ.4కోట్లతో సైడ్ పనులకు శంకుస్తాపన చేసిన ఆనంతరం పోస్టుఆఫీసు సమీపంలో అమృత్ 2.0 నిధులు రూ.124 కోట్లతో కొత్తగూడెం మున్సిపాలిటికి శాశ్వత మంచినీటి సరఫరా పథకం పనులకు శంకుస్థాపన చేస్తారు. అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతారు. మధ్యాహ్నం 12.15 గంటలకు కలెక్టరేట్ చేరుకొని వర్షకాల నేపత్యంలో గోదావరి వరదలు వస్తే తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులతో సమీక్షిస్తారు. మధ్యాహ్నం 1.45 గంటలకు కొత్తగూడెం నుంచి హెలిక్యాప్టర్ బయలుదేరి మనుగూరుకు చేరుకుంటారు. ఇటీవల స్వర్గస్తులైన పద్మశ్రీ ఆవార్డు గ్రహీత సకిన రాంచంద్రయ్య కుటుంబ సభ్యులను పరమార్శించి రాంచంద్రయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళీలు అర్పిస్తారు. ఆతరువాత పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు నివాసానికి చేరుకుంటారు. మాతృవియోగం పొందిన ఎమ్మెల్యే వెంకటేశ్వర్లును పరమార్శించిన ఆనంతరం హెలిప్యాడ్ చేరుకొని మనుగూరు నుంచి బయలుదేరి హైదరాబాద్ వెళ్తారు. డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రుల పర్యటన నేపత్యంలో పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తోన్నారు.

# రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపు విరమించుకోవాలి

- భేషరతుగా రూ.2 లక్షల రుణ మాఫీ అమలు చేయాలి
- ఆగస్ట్ లోపు 6 గ్యారెంటీలు అమలు చేయకపోతే ఆందోళనలు
- విలేకర్ల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ఆగస్టు నుంచి రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కోరారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ విలువలు పెంచినా... వ్యవసాయేతర భూముల విలువలు పెంచడం వల్ల పేద, మధ్య తరగతి ప్రజలపై భారాలు పడతాయని పేర్కొన్నారు. అలాగే భేషరతుగా రూ.2 లక్షల రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆగస్ట్ లోపు 6 గ్యారెంటీలు అమలు కాకపోతే ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నున్నా మాట్లాడారు. ప్రభుత్వం వ్యవసాయ భూముల ధరలు పెంచాలి కానీ వ్యవసాయేతర భూములు, స్థలాల ధరలను పెంచడం వల్ల పేద, మధ్య తరగతి ప్రజలపై భారం పడుతుందని అన్నారు. బ్యాంకు లోన్లు చెల్లించే పరిస్థితి కూడా ఉండదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలలు కావస్తున్నా రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ ఎలాంటి కొర్రీలు లేకుండా అమలు చేయాలని, అదేవిధంగా ఎన్నికల ముందు కౌలు రైతులకు, రైతులకు 15 వేల రూ.లు రైతు భరోసా పథకం ఇస్తామని చెప్పి అవి గత ప్రభుత్వం తరహాలోనే సీజన్కు రూ.5000 చొప్పున ఇస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా సీజన్కు రూ.లు 7500, కౌలు రైతులకు రూ.లు 12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని, రైతులకు పెట్టుబడి చాలా అవసరమని, కౌలు రైతులకు, రైతులకు కొత్త రుణాలు అందజేయాలని అలా అందచేయకపోతే, రైతులు ప్రైవేటు అప్పులకు వెళ్ళి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వుందని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి రైతులను ఆదుకోవాలని అన్నారు. ప్రభుత్వం మారి 7 నెలలు కావస్తున్నా, పేదలకు, వృద్ధులకు ఆసరా పింఛను ఇవ్వలేదని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వారు చెప్పినట్లుగా ఆసరా పెన్షన్లు అందిస్తున్నారని, తెలంగాణలో కూడా ఆసరా పెన్షన్లు రూ.లు 4000 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఉచిత ప్రయాణం తప్ప, మిగతావి ఏవీ సక్రమంగా అమలు చేయలేదని, గృహజ్యోతి 200 యూనిట్లు లోపు అని చెప్పినప్పటికీ అందరికీ అమలు కావడం లేదని, రూ.లు 500 కే గ్యాస్ అని చెప్పినప్పటికీ, అమలులో నిర్లక్ష్యం వహిస్తున్నారని, మహాలక్ష్మి పథకంలో 18 సం.లు నిండిన ప్రతి పేద వారికి రూ.2,500 ఇస్తామని అది కూడా అమలుకు నోచుకోలేదని అన్నారు. 100 రోజుల్లో 6 గ్యారెంటీలు ఇస్తామని చెప్పినప్పటికీ అమలుకు నోచుకోలేదని, రాష్ట్రంలో ఇందిరమ్మ పథకం కింద ఇళ్ళ స్థలాలు వున్న వారికి 5 లక్షల రూ.లు స్థలాలు లేని వారికి ఇళ్ళ స్థలాలు ఇస్తామని చెప్పి అమలుకు నోచుకోలేదని, 2007 నుంచి సిపిఎం పార్టీ ఇళ్ళ స్థలాలపై ఎన్నో పోరాటాలు చేసిందని, ఇప్పటికీ ఇళ్ళ స్థలాల పోరాటాల కోర్టు కేసులున్నాయని, ప్రభుత్వ స్థలాలున్నప్పటికీ, అధికారులు వారికి ఇవ్వడం లేదని, ఇళ్ళ స్థలాలు ఆక్రమణలకు గురౌతున్నాయని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేయాలని, రేషన్ కార్డులు గత ప్రభుత్వం కూడా ఇవ్వలేదని, ఈ ప్రభుత్వమైనా ఆగస్ట్ లోపు రేషన్ కార్డులు ప్రతి పేదవాడికి అందేవిధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఆగస్ట్ లోపు కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా గ్యారెంటీలు అమలు చేయకపోతే సెప్టెంబర్లో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ విలేకర్ల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధిగా సంగి రాజు నియామకం

తెలంగాణ ముచ్చట్లు దేవరుప్పుల: మండలంలోని పెద్దమదూరు గ్రామానికి చెందిన సంగి రాజును బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధిగా నియమించినట్లు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు జంగా రాజా వెంకట నరసింహారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సంగి రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధికార ప్రతినిధిగా నియమించినందున పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన నియమాకానికి సహకరించిన జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆరుట్ల దశమంత రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బ రాజశేఖర్ గౌడ్ జిల్లా మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

-అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ఈ నెల 28, శుక్రవారం పాలేరు లో చేపట్టే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తెలిపారు. బుధవారం జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో మెగా జాబ్ మేళాకు సంబంధించి రూపొందించిన పోస్టర్ ను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర యువజన సర్వీసులు, టిజి ఎస్ టిఇపి, హైదరాబాద్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కూసుమంచి మండలం పాలేరులోని బి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్లో శుక్రవారం న ఉదయం 10.00 గంటల నుండి జాబ్ మేళా ఏర్పాటుచేయనున్నట్లు ఆయన తెలిపారు. ఫార్మా, ఐటి, మార్కెటింగ్, హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్, కాల్ సెంటర్, డాటా ఎంట్రీ ఆపరేటర్, అడ్మినిస్ట్రేషన్, రియల్ ఎస్టేట్, రిటైల్, హౌజ్ కీపింగ్, స్టోర్ మేనేజర్, డెలివరీ బాయ్, వెల్డర్, ఫిట్టర్, చెఫ్, డ్రైవర్ మున్నగు విభాగాల్లో ఏమీ చదువుకొనని వారు మొదలుకొని పీజీ అర్హతలు కలిగిన యువతీ యువకులు ఇట్టి జాబ్ మేళా లో పాల్గొనవచని ఆయన అన్నారు. ప్రాముఖ్యత జలిగిన 65 కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొని 5000 కు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయని అదనపు కలెక్టర్ తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు %https://forms.gle/aWH1uo5poS6RrT3D%6 లింక్ ద్వారా కాని లేదా క్రింద ఫోటోలోని క్యూఆర్ కోడ్ ను కానీ స్కాన్ చేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు హెల్ప్ లైన్ నెంబర్లు 8886711991, 9642333668 లను సంప్రదించాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా యువజన సర్వీసులు, క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, జిల్లా విద్యాధికారి ఇ. సోమశేఖరశర్మ, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, అధికారులు తదితరులు ఉన్నారు.

# మంత్రి పొంగులేటి చొరవతో ఈనెల 28న మెగా జాబ్ మేళా

- 60 కంపెనీల తరపున కూసుమంచిలో నిర్వహణకు కసరత్తు
- 5,000మందికి ఉద్యోగ కల్పన లక్ష్యం



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :ఉన్నత విద్యను అభ్యసించి కొలువులు రాక ఇబ్బంది పడుతున్న నిరుద్యోగుల పక్షాన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అండగా నిలిచారు. వారికి కొలువుల కల్పనే లక్ష్యంగా మెగా జాబ్ మేళాను నిర్వహించబోతున్నారు. గతంలో టీజీఎస్టీఈపీ చైర్మన్ కు మంత్రి లేఖ రాసి ఉద్యోగాలు కల్పించాల్సిన ఆవశ్యకతను వివరించగా.. స్పందించిన సంస్థ భారీ స్థాయిలో నిర్వహించేందుకు సన్నద్ధమైంది.జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యలో..ఈ నెల 28వ తేదీన కూసుమంచిలోని బీవీ.రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటల నుంచి ఈ మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నారు. ఇందుకోసం 60కు పైగా కంపెనీల ప్రతినిధులు హాజరై.. 5,000మందికి పైగా అభ్యర్థులను ఎంపిక చేసి ఉద్యోగాలు కల్పించనున్నారు. 7వ తరగతి నుంచి మొదలు.. 10వ తరగతి, ఇంటర్మీడియట్, బీ ఫార్మసీ, ఎం ఫార్మసీ, బీ టెక్, ఎం టెక్, ఎంబీఏ, ఎంసీఏ, పీజీ విద్యార్హత వరకు వారి స్థాయిలో తగిన కొలువులు చూపనున్నారు. 18 నుంచి 35 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారు అర్హులని సంస్థ పేర్కొంది.విభిన్న రంగాల్లో... అనేక అవకాశాలు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవతో నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళాలో డ్రైవర్ మొదలు.. ప్రతిష్టాత్మక కంపెనీల్లో అనేక ఉద్యోగాలు లభించనున్నాయి. ఫార్మా కంపెనీలు, ఐటీ విభాగం, మార్కెటింగ్ తదితర రంగాల్లో అభ్యర్థుల అర్హతను బట్టి ఉద్యోగాలు ఇవ్వనున్నారు. ఇంత భారీ స్థాయిలో మెగా జాబ్ మేళా నిర్వహించేందుకు ఏర్పాటు జరుగుతుండడంతో.. నిరుద్యోగ అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు మంత్రి పొంగులేటి చొరవ పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# పిల్లలు మంచి పౌరులుగా ఎదగడానికి చదువుతోపాటు వ్యాయామం కూడా అవసరం

## -అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్







**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :**పిల్లలు మంచి పౌరులుగా ఎదగడానికి చదువుతోపాటు వ్యాయామం కూడా ఎంతో అవసరమని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. బుధవారం జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో వ్యాయమ విద్య ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన ఒకరోజు అవగాహనా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు వ్యాయామం ఎంతో అవసరమన్నారు. పిల్లలకు వ్యాయామం క్రీడల వల్ల లభిస్తుందన్నారు. ప్రభుత్వం పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు క్రీడలపై ఆసక్తి కలిగేలా సౌకర్యాలతో పాటు, వ్యాయామ ఉపాధ్యాయుల నియామకం చేసిందన్నారు. పిల్లలను తీర్చిదిద్దడంలో వ్యాయామ ఉపాధ్యాయులు పునాది లాంటి వారన్నారు. పిల్లల్లో దాగివున్న ప్రతిభను గుర్తించి వెలికి తీయాలన్నారు. ఒక్కో విద్యార్థికి ఒక్కో క్రీడపై ఆసక్తి ఉంటుందని, విద్యార్థుల ఆసక్తిని గుర్తెరిగి, ఆయా క్రీడల్లో వారిని ప్రోత్సహించాలని అన్నారు. విద్యార్థుల్లో సామర్థ్యం గుర్తించి, వారిని తీర్చిదిద్దితే, భవిష్యత్తులో మంచి క్రీడాకారులుగా ఎదుగుతారన్నారు. ఇట్టి బాధ్యతని వ్యాయామ ఉపాధ్యాయులు తీసుకోవాలన్నారు. ఉదయం నుండి ఆరు, ఏడు గంటలపాటు చదువు చెప్పుతారని, ఒక్క అర గంట మైదానానికి తీసుకొస్తే, వారు మానసిక ఉల్లాసం పొందుతారని, చదివింది గ్రహించగలుగుతారని ఆయన తెలిపారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో ఆధునిక సౌకర్యాలతో అధునాతన మినీ స్టేడియంల నిర్మాణం చేసినట్లు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వీటిని అందుబాటులో ఉంచినట్లు, మినీ స్టేడియాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ దిశగా ప్రణాళికాబద్ద కార్యాచరణ చేయాలన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులకు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఏవైనా సందేహాలుంటే క్రీడా శిక్షకులను అడిగి నివృత్తి చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర స్థాయిలో పోటీల్లో 1, 2, 3 స్థానాల్లో ఖమ్మం జిల్లా విద్యార్థులను నిలపాలని, దీనికి జిల్లా యంత్రాంగం నుండి పూర్తి సహకారం అందిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. అవగాహన కార్యక్రమంలో జిల్లాకు చెందిన క్రీడా శిక్షకులు వ్యాయామ ఉపాధ్యాయులకు వ్యాయామం, క్రీడలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఇ. సోమశేఖరశర్మ, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, కోచ్ మూర్తి, ఎం.డి. గౌస్, అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల సమస్యలపై స్పందించి, వారి సంక్షేమ సంఘానికి మద్దతు తెలిపిన అఖిలపక్ష ఐక్యవేదిక


- వికలాంగులకు ఇచ్చిన 6000 పింఛన్ హామీ నెరవేర్చాలి
- వికలాంగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- జిల్లా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్



**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** వనపర్తిజిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం గత కొంతకాలంగా వారి సమస్యలపై పోరాడుతూ ఈరోజు ఏ.కో పార్క్ దగ్గర అఖిలపక్ష ఐక్యవేదిక తో సమావేశమై వారి డిమాండ్ల సాధనకు కృషి చేయాలని కోరడం జరిగింది. వెంటనే ఒప్పుకుని వారి డిమాండ్లు సాధించే వరకు వారి వెంటే ఉంటామని అధ్యక్షుడు సతీష్ యాదవ్ తో పాటు సభ్యులందరూ ఏక కంఠంతో ఒప్పుకున్నారు. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు వికలాంగులకు ఇస్తామని చెప్పిన హామీలన్నీ నెరవేర్చాలని, వారికి ఇస్తానన్న 6000 పింఛన్, మరియూ మూడు చక్రాల బండి, డబల్ బెడ్ రూమ్ ఇళ్లు, ప్రభుత్వ ఉద్యోగాలు వెంటనే ఇచ్చి తమ హామీలు నెరవేర్చాలని , ప్రభుత్వ పరంగా వారికి తోడ్పాటు అందించాలని డిమాండ్ చేశారు. లేనియెడల వనపర్తి నుండి హైదరాబాదు వరకు పోరాటం చేస్తామని, త్వరలో సంబంధిత మంత్రిని మరియు ఉప ముఖ్యమంత్రి ,ముఖ్యమంత్రిని కూడా కలిసి వారి డిమాండ్లు నెరవేరే విధంగా తోడ్పాటు అందిస్తామని తెలిపారు. వికలాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వారి సభ్యులతో పాటు ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, టిడిపి నాయకులు కొత్త గొల్ల శంకర్ , విజయ్ రామ్ లి, సుశీల, మహేశ్వరి, శాంతమ్మ ,అన్నపూర్ణ, శేఖర్ నాయకులు శివకుమార్, చందు, బొడ్డుపల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# హోటళ్లు, రెస్టారెంట్లలో పరిశుభ్రతను పాటించాలి

## -అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్







**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :**హోటళ్లు, రెస్టారెంట్లలో పరిశుభ్రతను పాటించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి కిరణ్ కుమార్ తో కలిసి వైరా రోడ్ లోని స్పందన ఫుడ్ పాలెస్, కోణార్క్ రెస్టారెంట్, పాత బస్టాండ్ రోడ్ లోని శ్రీ ప్రియలక్ష్మి బేకరీ %d% జనరల్ స్టోర్స్ ల ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా కిచెన్, కిచెన్ పరిసరాలు, సరుకులు, ఫ్రిడ్జ్ లలో నిల్వ పదార్థాలు పరిశీలించారు. ఆహార పదార్థాల ప్యాక్ లపై కాలపరిమితి ని పరిశీలించారు. రెస్టారెంట్ లో వాడే ప్రతి ప్యాక్ కి తయారీ, కాలపరిమితి నమోదు ఉండాలని, కాలపరిమితి దాటిన పదార్థాలు వాడరాదని అన్నారు. కిచెన్ లో పనిచేసే వారందరు శుభ్రంగా వుండేలా, చేతులకు, తలకు మాస్క్ లు ధరించేల చూడాలన్నారు. రుచి కొరకు హానికర రసాయనాలు వాడి, ప్రజల ఆరోగ్యం దెబ్బతినేలా ఉంటే ఉపేక్షించేది లేదని ఆయన తెలిపారు. వినియోగదారులకు పరిశుభ్రమైన, హై జెనిక్ ఆహార పదార్థాలు అందజేయాలన్నారు. కిరాణా జనరల్ స్టోర్స్ లో ప్రతి ప్యాకింగ్ పై తయారు, కాలపరిమితి తేదీలు, తయారీదారు, గరిష్ట అమ్మకం ధర ఉండాలన్నారు. కల్తీ వస్తువులు అమ్మరాదని, వినియోగదారులకు నష్టం కలిగించే చర్యలు చేస్తే, కఠిన చర్యలుంటాయని ఆయన అన్నారు. తహశీల్దార్లు హోటళ్లు, రెస్టారెంట్లు, కిరాణా షాపుల తనిఖీలు చేపడతారని అదనపు కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ తనిఖీల సందర్భంగా ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, ఆర్ఐ లు రమేష్, రవి, అధికారులు తదితరులు ఉన్నారు.

# గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య కార్యక్రమాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేయాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి జిల్లా ప్రజెంట్ తెలంగాణ ముచ్చట్లు:** బుధవారం మధ్యాహ్నం ఐ .డి ఓ సి సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, ఎంపీఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో పారిశుధ్యం, ఉపాధిహామీ, స్వచ్ఛ భారత్, హరితహారం కార్యక్రమాల పై సమీక్ష నిర్వహించారు. గ్రామంలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇంటింటి చెత్త సేకరణ పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. పకడ్బందీగా అమలు జరిగేందుకు ప్రత్యేక అధికారులు వారంలో మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీలో మల్టి వర్కర్ ల హాజరు రిజిస్టరు, మురికి కాలువల నిర్వహణ రిజిస్టర్, తాగు నీటి ట్యాంక్ ల శుభ్రం చేసే రిజిస్టర్ (3) రిజిస్టర్లు తప్పకుండా ఉండాలని సూచించారు . ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమం ఘనంగా నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. దోమలను నివారించి పారిశుధ్య కార్యక్రమం పకడ్బందీగా నిర్వహిస్తే డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా వంటి వ్యాధులను అరికట్టవచ్చున్నారు. మిషన్ భగీరథ నల్లాల సర్వే పూర్తి అయినట్లు ప్రతి గ్రామ పంచాయతీ నుండి ధ్రువీకరణ పత్రం ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. స్వచ్ఛభారత్ మిషన్ కింద ఎవరికైనా మరుగుదొడ్లు అవసరం ఉంటే లబ్ధిదారులను గుర్తించి పంచాయతీ సెక్రెటరీ ద్వారా ఆన్లైన్ లో నమోదు చేయించాలని సూచించారు. ఉపాధిహామీ కింద చేప చెరువులు, నీటి కుంటకు ఏర్పాటుకు రైతులను అవగాహన కల్పించి ఆసక్తి ఉన్న చోట కుంటలు పూర్తి చేయించాలని సూచించారు.

**హరిత హారం**



ఈ సంవత్సరం వనపర్తి జిల్లాలో 18 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, లక్ష్యం పూర్తి చేసేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి ఉన్న రోడ్లకు ఇరువైపులా పెద్ద మొక్కలు నాటించాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న లేఅవుట్ లు ఎన్ని ఉన్నాయి, 10 శాతం ల్యాండ్ ఎంత వారి పూర్తి నివేదికలు ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. లేఅవుట్ లలోని 10 శాతం భూమిలో పల్లె ప్రకృతి వనాలు, పట్టణ ప్రకృతి వనాలు పెట్టాలని సూచించారు. అన్ని చోట్లా 6 అడుగుల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గన్ వార్ జెడ్పి సీఈవో యాదయ్య డిఆర్డిఏ పిడి ఉమాదేవి డిపిఓ కే. రమణ మూర్తి, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓ లు , ఎంపీఒ, లుతదితరులు పాల్గొన్నారు .

# పద్మశ్రీ సకిని రామచంద్రయ్యకు నివాళులర్పించిన మంత్రి తుమ్మల

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూన్ 26:**తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పినపాక నియోజకవర్గం మణుగూరు మండలం సమితి సింగారం గ్రామం లో ఇటీవల మరణించిన ప్రముఖ డోలు వాద్య కారుడు పద్మశ్రీ సకిని రామచంద్రయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

**ఎమ్మెల్యే పాయం ను పరమార్శించిన మంత్రి తుమ్మల**

అనంతరం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాతృవియోగం చెందిన విషయం తెలుసుకొని ఆయనను పరామర్శించి పాయం మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాధు రమేష్ రెడ్డి , తుపాకుల ఎల్లగొండ స్వామి, ఎండి రసూల్, తుళ్లూరు బ్రహ్మయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273

# చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి .. మంత్రి కొల్లు రవీంద్ర





మచిలీపట్నం, తెలంగాణ ముచ్చట్లు : చదువులో గొప్పగా రాణించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర విద్యార్థులకు ఉద్బోధించారు. బుధవారం ఉదయం ఆయన స్థానిక చిలకలపూడి పాండురంగ నగరపాలక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు విద్య సంబంధ కిట్లను ఉచితంగా అందించారు. 750 మంది విద్యార్థులున్న ఈ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫారం, బెల్ట్, నోట్ బుక్స్, నిఘంటువు, బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి అధిక మొత్తంలో నిధులను వెచ్చిస్తోందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. తెలుగువారికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపును తెచ్చిన తెలుగు వ్యక్తి మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల వంటి వారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని వాటి లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. నాణ్యమైన విద్యను అందించటం ద్వారానే మంచి సమాజ నిర్మాణం సాధ్యమని, ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ పై తొలి సంతకం చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నారన్నారు. ఈ క్రమంలో మంత్రి విద్యార్థులతో ముఖాముఖి ముచ్చటిస్తూ పాఠశాలకు ఉన్న అవసరాలను అడగ్గా, అదనపు తరగతి గదులు, బెంచీలు, ఫ్యాన్లు, మరుగుదొడ్ల మరమ్మతులు, ఆడుకోవటానికి ఆట స్థలం కావాలని విద్యార్థులు తెలిపారు. అందుకు ఆయన స్పందిస్తూ త్వరలో వీటన్నిటిని సమకూరుస్తానని హామీ ఇచ్చారు. మధ్యాహ్నం భోజనం నాణ్యతపై ఆరా తీసి అందుకు ఉపయోగిస్తున్న బియ్యం నాణ్యతను ఆయన స్వయంగా పరిశీలించారు. కూరలు ఎలా ఉంటున్నాయి, మెనూ ప్రకారం గుడ్లను అందిస్తున్నది లేనిది ప్రత్యక్షంగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బండి రామకృష్ణ, జిల్లా విద్య శాఖ అధికారిణి తాహెర సుల్తానా, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మోటమర్రి బాబా ప్రసాద్, ఎంఈఓ దుర్గాప్రసాద్, ప్రధానోపాధ్యాయులు యు వి కృష్ణమూర్తి, స్థానిక నాయకులు, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళనకు చర్యలు .. మంత్రి కొల్లు రవీంద్ర







శారదనగర్, తెలంగాణ ముచ్చట్లు : మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళనకు తగిన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఆయన మచిలీపట్నం నగరపాలక సంస్థ 31వ డివిజన్ పరిధిలోని శారద నగర్ లో పర్యటించి ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించారు. స్థానిక నాయకులు, అధికారులతో కలిసి మొక్కను నాటారు. చీపురు పట్టి రోడ్లను శుభ్రం చేస్తూ పారిశుద్ధ్యం ప్రాముఖ్యతను తెలియజేశారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని, దీన్ని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ క్రమంలోనే నగరపాలక సంస్థ పరిధిలోని 50 డివిజన్లకు అవసరమైన మేరకు వర్కర్లు, సూపర్వైజర్లను నియమించడం జరిగిందన్నారు. రహదారుల వెంబడి పిచ్చి మొక్కలు, చెత్తాచెదారంతో నిండి పోయిందని, వాటన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన తొలగించి శుభ్రం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జలాశయాల్లో నీటి కొరత నెలకొన్న పరిస్థితుల్లో మచిలీపట్నం పట్టణవాసులు నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు. రానున్న కాలంలో సక్రమంగా నీటిని అందించి నీటి కొరతను తీరుస్తామని ఆయన హామీ ఇచ్చారు. జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ పంట, మురుగు కాలువలు తూడు, పిచ్చి మొక్కలతో నిండిపోయాయని, ఏడు నియోజకవర్గాలకు మొత్తంగా సుమారు రూ. 13 కోట్ల మేర నిధులు అవసరం అయ్యాయని, అయితే ప్రస్తుతం మచిలీపట్నంకు సంబంధించి రూ. 2 కోట్ల నిధులను సమకూర్చటం జరిగిందన్నారు. ఈ నిధులతో త్వరలో అందుకు సంబంధించిన పనులను వెంటనే చేపడతామన్నారు. తొలుత ఆయన డివిజన్లోని డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బండి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మోటమర్రి బాబా ప్రసాద్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్ పర్సన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపి సత్యం, నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, కార్పొరేటర్లు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కిలారి పార్థివ దేహానికి ఆనం నివాళి

## - పార్టీ సీనియర్ నాయకులు కిలారి వెంకటస్వామి నాయుడు మృతి పట్ల మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దిగ్భ్రాంతి

నెల్లూరు, తెలంగాణ ముచ్చట్లు : పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కిలారి వెంకటస్వామి నాయుడు గుండెపోటుతో మరణించడం పట్ల రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పార్టీలో సుదీర్ఘకాలంగా క్రియాశీలకంగా పని చేసిన కిలారి మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని, తనకు అత్యంత సన్నిహితుడైన మంచి మిత్రుడిని కోల్పోవడం తనను కలచివేసిందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.

# పవన్ కల్యాణ్ నిజంగానే తుఫాన్

## - దేశ రాజకీయాల్లో చరిత్ర సృష్టించారు - ఎంపీ బాలశౌరి
## -ఎన్నికల బరిలో నిలిచిన ప్రతి అభ్యర్థిని పవన్ కల్యాణ్ గెలుపించుకోవడం రికార్డు - ఎంపీ బాలశౌరి
## -పవన్ కల్యాణ్ చొరవతోనే పార్లమెంట్‌లో నాకు మాట్లాడే అవకాశం వచ్చింది - - ఎంపీ బాలశౌరి
## -లోక్ సభ స్పీకర్‌కు అభినందనలు చెప్తూ.. పవన్‌ను ఆకాశానికి ఎత్తిన ఎంపీ బాలశౌరి



మచిలీపట్నం, తెలంగాణ ముచ్చట్లు : ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్య మంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి, జనసేన అభ్యక్షులు పవన్ కల్యాణ్‌పై ఆ పార్టీ మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి పొగడ్తలతో ముంచేశారు. లోక్ సభ ఎంపీగా ప్రమాణం చేసిన తర్వాత ఈ రోజు జరిగిన సభలో ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ తొలుత స్పీకర్‌గా ఎన్నికైన ఓం బిర్లాకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా గడిచిన ఎన్నికల్లో జనసేనాని పవన్ కల్యాణ్ చేసి పోరాటం, పోటీ చేసిన ప్రతి స్థానంలో ఏ విధంగా గెలిచారు అన్న అంశాలను ఒక్కొక్కటిగా ఎంపీ బాలశౌరి పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం, ప్రజల ఆకాంక్షలు, ఆశయాలు నెరవేర్చడానికి ఎన్డీయే కూటామి ఏర్పాటుకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీసుకున్న నిర్ణయాలు, ఆయన చేసిన త్యాగం గురించి సభలో ప్రస్తావించారు.

**పవన్ నిజంగానే తుఫాన్ ఎందుకంటే..**

దేశంలో ఎన్డీయే కూటమి గెలుపొందిన తర్వాత తొలిసారి పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఏర్పాటు చేసిన సభలో ప్రధాని మోదీ పవన్‌ను ఆకాశానికి ఎత్తేశారు. పవన్ అంటే కేవలం పవన్ కాదని పవన్ అంటే ఆందీ(తుపాన్) అని ప్రశంశించారు. ఇక ప్రధాని మోదీ మాట్లాడిన వ్యాఖ్యలను ప్రస్తావించిన ఎంపీ బాలశౌరి.. పవన్ నిజంగానే ఏపీ రాజకీయాల్లో తుఫాన్ సృష్టించారని, ప్రత్యర్థులను మట్టికరిపించారని ఎంపీ బాలశౌరి పేర్కొన్నారు. భారతదేశంలో మరే పార్టీ సాధించని ఘన విజయం తన పార్టీ జనసేన సాధించిందని ఎంపీ పేర్కొన్నారు. 140 కోట్ల మంది ప్రజలు ఉన్న మన దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత.. ఎన్నికల్లో పోటీ చేసిన 21 అసెంబ్లీ, 2 ఎంపీ స్థానాల్లో గెలిచి 100 శాతం స్ట్రైయిక్ రేట్ సాధించిన పార్టీ జనసేన మాత్రమే అని.. ఇలాంటి ఘనత సాధించడం దేశ చరిత్రలోనే ప్రధమం అని ఎంపీ బాలశౌరి స్పష్టం చేశారు. ఇక ఎంపీ బాలశౌరి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గురించి లోక్‌సభలో మాట్లాడిన వీడియో చెక్కర్లుకొడుతోంది. పవన్ అభిమానులు, జనసేన నాయకులు, కార్యకర్తలు సామాజిక మాధ్యమాల్లో ఈ వీడియోను విపరీతంగా వైరల్ చేస్తున్నారు. లోక్‌సభలో ఓ పార్టీ అధ్యక్షుడి గురించి ఇంత గొప్పగా చెప్పిన ఎంపీని తాము ఎప్పుడూ చూడలేదు.

# రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయండి

## - నకిలీ విత్తనాలను అరికట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి
## - వ్యవసాయ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు



నంద్యాల, తెలంగాణ ముచ్చట్లు : ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో వ్యవసాయ పనుల్లో రైతులు నిమగ్నమయ్యారని రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు పంపిణీ చేసేందుకు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు వ్యవసాయ అధికారులను ఆదేశించారు బుధవారం కలెక్టరేట్లోని సెంటినరీ హాల్లో ఖరీఫ్ సీజన్ విత్తుకు సంబంధించి జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులతో కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, మైక్రో ఇరిగేషన్, మత్స్యశాఖ, పశుసంవర్ధక శాఖ, ఇరిగేషన్ తదితర శాఖలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్ర నివేదికలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే అడపాదడపా వర్షాలు కురిసి జిల్లాలో సాధారణ వర్షపాతం కంటే 76.7 శాతం అధిక వర్షపాతం నమోదైన నేపథ్యంలో ఖరీఫ్ ప్రణాళిక సిద్ధం చేసుకుని రైతులకు అవసరమైన విత్తనాలు రాయితీపై సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జూలై, ఆగస్టు మాసాల్లో సాగు చేసే రైతులకు నాణ్యమైన విత్తనాలు, రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందుల కొరత ఏర్పడకుండా ఇప్పటినుండే ప్రణాళిక వేసుకోవాలన్నారు. లక్ష్యం మేరకు విత్తన శుద్ధి, భూసార పరీక్షలు నిర్వహించి రైతు ఏ పంటలు వేసుకుంటే అధిక దిగుబడి సాధిస్తారో ఆయా పంటలను వేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.

# సినిమా న్యూస్



# క్యూట్ హీరోయిన్ బికినీ కిక్కు



ప్రణిత సుభాష్ కెరీర్‌లో పెద్ద సినిమాలతో హిట్స్ అందుకోకపోయినా, ఆమె తన ప్రత్యేకమైన స్టైల్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. తన అందంతో పాటు, అమాయకత్వమైన చూపులతో ఆమె తన పాత్రలకు అనువుగా ఉండేలా నటించింది. మీడియం రేంజ్ హీరోలకు జోడిగా మాత్రమే కాకుండా పెద్ద హీరోల సరసన సెకండ్ హీరోయిన్ గా కూడా ప్రణిత సుభాష్ నటించింది.తన పెళ్లి తరువాత సినిమాలకు కొంత దూరంగా ఉన్నా, సోషల్ మీడియాలో మాత్రం ప్రణిత సుభాష్ చాలా యాక్టివ్ గా ఉంది. ప్రతిరోజూ కొత్త ఫోటోలు పోస్ట్ చేస్తూ, తన ఫాలోవర్స్ సంఖ్యను పెంచుకుంటోంది. తల్లి అయిన తర్వాత కూడా ఆమె గ్లామర్ డోస్ ఏమాత్రం తగ్గలేదు. యూత్ ఫుల్ లుక్స్ తో ఫ్యాన్స్ ను ఆకట్టుకుంటోంది. ఒక విధంగా ఆమె వయసు మరింత తగ్గుతుందని కామెంట్స్ చేస్తున్నారు.తాజాగా ఆమె పోస్ట్ చేసిన ఫోటోలు చూస్తే కుర్రాళ్ళు షాక్ అవ్వాల్సిందే. అమ్మడు స్విమ్మింగ్ పూల్ లో అలా సరదాగా బికినీలో దర్శనమిచ్చింది. బ్లాక్ బికినీ లో గాగుల్స్ పెట్టుకొని అమ్మడు గతంలో ఎప్పుడు లేనంత వయ్యారంగా పోజ్ ఇచ్చింది. ప్రణిత తన ఎద అందాలను హైలైట్ చేస్తూ మరింత గ్లామర్ గా కనిపించింది. ఈ ఫోటోల్లో ఆమె ఇచ్చిన పోజ్ కూడా కుర్రాళ్ళ మతి పోగొట్టేలా ఉంది. స్టైలిష్ గా మరియు గ్లామర్ గా ప్రణిత ఈ ఫోటోలలో కనిపించింది. తక్కువ మేకప్ తో అయినా కూడా, ప్రణిత తన క్లీవేజ్ అందాలను హైలైట్ చేస్తూ, నెటిజన్లను ఆకట్టుకుంది. సోషల్ మీడియాలో తన గ్లామర్ ఫోటోలను షేర్ చేస్తూ, తన ఫాలోవర్స్ ను మరింత ఆకర్షిస్తుంది. పలు డిఫరెంట్ సినిమాలలో నటించి, తన టాలెంట్ ను ప్రదర్శించింది. ప్రస్తుతం ప్రణిత కన్నడ మరియు మలయాళంలో కొన్ని సినిమాలు చేస్తోంది. 2010లో 'బావ' అనే సినిమాతో తెలుగు తెరకు పరిచయమయిన ప్రణిత, ఆ తర్వాత తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పలు సినిమాలు చేసింది. తన పెళ్లి తరువాత, ప్రణిత తన పాత్రలను చాలా జాగ్రత్తగా ఎంపిక చేస్తోంది. ఈ మధ్య కాలంలో, ప్రణిత తన గ్లామర్ తో సోషల్ మీడియాలో హీటెక్కిస్తూ, ఫ్యాన్స్ ను ఎప్పటికప్పుడు సర్ ప్రైజ్ చేస్తోంది. మరి ఈ గ్లామర్ తో అమ్మడు భవిష్యత్తులో ఇంకా ఎలాంటి క్రేజ్ అందుకుంటుందో చూడాలి.

# అయేషా పాప.. ఎద అందంతో స్టన్నింగ్..




బాలీవుడ్ బ్యూటీ ఆయేషా ఖాన్ గురించి అందరికీ తెలిసిందే. అప్పుడెప్పుడో ఒక తెలుగు సినిమా చేసి.. మళ్లీ ఇటీవల ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి వరుస అవకాశాలు అందుకుంటోంది అమ్మడు. స్పెషల్ సాంగ్స్ తోపాటు సైడ్ క్యారెక్టర్లు చేస్తూ సినీ ప్రియులను అలరిస్తోంది. తన అందం, అభినయంతో ఓ రేంజ్ లో కుర్రకారును ఆకట్టుకుంటోంది. టాలీవుడ్ లో తనకంటూ స్పెషల్ ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసుకుంటోంది ఆయేషా ఖాన్. సినిమాలు చేస్తూనే.. సోషల్ మీడియాలో కూడా ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటోంది ఈ బ్యూటీ. ఎప్పటికప్పుడు ఫ్యాన్స్ తో టచ్ లో ఉంటోంది ఆయేషా ఖాన్. కొత్త కొత్త పిక్స్ షేర్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తుంటోంది. ట్రెండింగ్ సాంగ్స్ కు రీల్స్ చేస్తూ తెగ ట్రెండ్ అవుతుంటోంది. సోషల్ మెసేజెస్ కూడా ఇస్తుంటోంది. ఎక్కువగా శారీల్లో మెరుస్తుంటోంది. చీరల్లో వేరే లెవెల్ అందాలు ఆరబోస్తూ అందిరినీ ఫిదా చేస్తుంటోంది ఆయేషా. రీసెంట్ గా కొత్త పిక్స్ షేర్ చేసింది బ్యూటీ. ఈసారి చీరలో కాకుండా.. మోడ్రన్ ఔట్ ఫిట్ లో సందడి చేసింది. గర్ల్స్ ఫేవరెట్ కలర్ అయిన బేబీ పింక్ కలర్ డ్రెస్ లో తళుక్కుమంది. ఫుల్ డిజైనింగ్ వర్క్ బ్లౌజ్ వేసుకున్న అమ్మడు.. ఓరగా చూస్తూ క్లీన్ బౌల్డ్ చేస్తోంది. సింపుల్ గా హెయిర్ లీవ్ చేసి కుర్రాళ్ల మనసులు దోచేస్తోంది. క్రేజీ క్యాప్షన్ తో నెటిజన్ల మైండ్ బ్లాక్ చేస్తోంది. ప్రస్తుతం ఆయేష పిక్స్ నెట్టింట ఫుల్ వైరల్ గా మారాయి. ఆయేషా ఖాన్ అందానికి ఎవరైనా ఫ్లాట్ అవ్వకుండా ఉంటారా అని నెటిజన్లు అంటున్నారు. బ్యూటీ సింపుల్ లుక్స్ కు ఫిదా అయ్యామని చెబుతున్నారు. క్యూట్ గా ఉంటూనే హీట్ పుట్టిస్తోందని కామెంట్లు పెడుతున్నారు. అందానికి ఇమేజ్ అంటూ కుర్రాళ్ళు తెగ పొగిడేస్తున్నారు. అలా బ్యూటీని ఆకాశానికెత్తేస్తున్నారు. టాలీవుడ్ లో మరిన్ని అవకాశాలు అందుకుని దూసుకుపోవాలని అంతా ఆశిస్తున్నారు. అయితే కొన్నేళ్ల క్రితం.. యంగ్ హీరో విశ్వక్ సేన్ గెస్ట్ రోల్ లో నటించిన ముఖచిత్రం మూవీతో టాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఆయేష ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత సినిమాలకు దూరమైన అమ్మడు.. బిగ్ బాస్ హిందీ సీజన్-17తో మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఆ తర్వాత ఓం భీమ్ బుష్ మూవీతో అందరినీ ఆకట్టుకుంది. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాలో స్పెషల్ సాంగ్ తో అదరగొట్టేసింది. త్వరలోనే దుల్కర్ సల్మాన్.. లక్కీ భాస్కర్ తో సందడి చేయనుంది. మరి ఈ బ్యూటీ కెరీర్ ఎలా ఉంటుందో చూడాలి.




20 ఏళ్ల క్రితం కాంచన మాల కేబుల్ టీవీ సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ లక్ష్మి రాయ్. కాల క్రమేనా ఈ అమ్మడు తన పేరును రాయ్ లక్ష్మి గా మార్చుకుంది. కెరీర్ ఆరంభం నుంచి కూడా పెద్ద హిట్స్, బ్లాక్ బస్టర్ సినిమాల్లో ఈ అమ్మడు నటించలేదు. అడపా దడపా వస్తున్న ఆఫర్లు సద్వినియోగం చేసుకుంటూ, అందాల ఆరబోత చేస్తూ రాయ్ లక్ష్మి ఈ ఇరవై ఏళ్ల సినీ కెరీర్ ను కొసాగించింది. అందాల విషయంలో ఈ అమ్మడు గతంలో కంటే ఇప్పుడే బాగుంది, అప్పటికంటే ఇప్పుడే ఇంకాస్త అందంగా కనిపిస్తుందని కూడా కొందరు అంటూ ఉన్నారు. ఈ మధ్య కాలంలో బాలీవుడ్ లో కూడా సందడి చేస్తున్న ఈ అమ్మడు సోషల్ మీడియాలో ఆ స్థాయి లో అందాల ప్రదర్శన చేస్తూ నెటిజన్స్ ని ఆకట్టుకుంటూ ఉంది. రెగ్యులర్ గా బికినీ షో చేసే ఈ అమ్మడు మరోసారి క్లోజప్ లో తన బికినీ అందాలను చూపించి అందరి దృష్టిని ఆకర్షించింది. బీచ్ లో సరదాగా చిల్ అవుతున్న రాయ్ లక్ష్మి బికినీ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈ స్థాయిలో అందంగా ఉండటం వల్లే ఈ వయసులో కూడా బాలీవుడ్ లో ఆఫర్లను సొంతం చేసుకుంటుంది

# పుష్ప స్థానం పై పట్టుకు ఇద్దరి పంతం!

అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న పుష్ప 2 సినిమాను ఆగస్టు 15న విడుదల చేయబోతున్నట్లు నిన్న మొన్నటి వరకు యూనిట్ సభ్యులు చెబుతూ వచ్చారు. అధికారికంగా డేట్ ను కూడా ఇచ్చి పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది. కానీ తాజాగా సినిమా విడుదల వాయిదా పడింది. పుష్ప 2 కి ఉన్న క్రేజ్ నేపథ్యంలో ఆగస్టు 15 డేట్ కి అటు ఇటు రెండు మూడు వారాలను ఇతర సినిమాలు వదిలేయడం జరిగింది. కానీ పుష్ప 2 విడుదల వాయిదా పడటంతో ఇతర సినిమాలను ఆ తేదీకి తీసుకు వచ్చేందుకు గాను ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే పుష్ప వదిలేసిన ఆ తేదీని రామ్, పూరిల డబుల్ ఇస్మార్ట్ ఆక్రమించే ప్రయత్నం చేస్తోంది. చిత్ర యూనిట్ సభ్యులు ఆగస్టు 15న తమ సినిమాను విడుదల




చేయబోతున్నట్లు గా ప్రకటించడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించారు. అదే తేదీకి ఎన్టీఆర్ బావమరిది సినిమా 'ఆయ్' ని విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in "Mail I'd: telanganamuchatlu.in@gmail.com